తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT

## నాసిరకం రోడ్లు నిర్మిస్తే నాన్ బెయిలబుల్ కేసు



నాసిరకం రోడ్ల నిర్మాణాన్ని నాన్ బెయిలబుల్ నేరంగా పరిగణించాలి.. రోడ్డు కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, సంబంధిత రాయితీదారులను ఇందుకు బాధ్యులను చేసి వారిని జైలుకు పంపించాలి - కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

సంపుటి 1 సంచిక :164 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదారాబాద్ శనివారం 18-01-2025 వెల: 5/రూ.

# ఇందిరమ్మ ఇళ్లలో వారికే మొదటి ప్రాధాన్యత : మంత్రి పొంగులేటి



**హైదారాబాద్ బ్యూరో, జనవరి 17 (డైలీ రిపోర్ట్):**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ మంజూరు చేస్తామని రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై సచివాలయంలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి సమీక్షించారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి, రెండో విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి వెల్లడించారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజినీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇందిరమ్మ ఇండ్లకు సొంత స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితాలను వేర్వేరుగా గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజినీర్లు అవసరమని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

ఇతర ప్రభుత్వ విభాగాల్లోని ఇంజినీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని సీఎస్ కి మంత్రి సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- పారదర్శకంగా గ్రామసభల్లో ఇందిరమ్మ లబ్దిదారుల జాబితాలు
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి , రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇవ్వడం జరుగుతుంది
- రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అదనంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక పారదర్శకంగా ఉండాలి

డైలీ రిపోర్ట్ DAILY REPORT
శనివారం: 18-01-2025

## ఏపీకి రానున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..





# ఎన్డీఏ నేతల్లో ఉత్సాహం

విశాఖ బ్యూరో, జనవరి 17 (డైలీ రిపోర్ట్):

ఏపీకి కేంద్రమంత్రులు, బీజేపీ అగ్రనేతల పర్యటనలు కొనసాగుతున్నాయి. ఇటీవలే విశాఖపట్నంలో పర్యటించిన ప్రధాని మోదీ.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇక ఇప్పుడు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ఏపీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆదివారం కృష్ణా జిల్లాలోని గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలను అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవుతారు. ఈ పర్యటన కోసం శనివారం రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న అమిత్ షాకు ఘన స్వాగతం పలకాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇక అక్కడి నుంచి ఉండవల్లిలోని ఏపీ సీఎం చంద్రబాబు నివాసానికి అమిషాకు చేరుకుంటారు. అక్కడ ఆయనకు చంద్రబాబు విందు ఏర్పాటు చేశారు. తర్వాత, విజయవాడలోని హోటల్‌కు చేరుకుని అక్కడ బస చేస్తారు. అమిత్ షా పర్యటన ఏర్పాట్లను ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పర్యవేక్షిస్తున్నారు. అమిత్ షా ప్రారంభించే NIDM, NDRF ప్రాంతాలను పరిశీలించారు. అలాగే సభ తదితర అంశాలపై అందుబాటులో ఉన్న అధికారులుతో చర్చించారు. అమిత్ షా సభా ప్రాంగణానికి చేరుకుని... వెళ్లేంత వరకు జరిగే కార్యక్రమాల వివరాలుపై కొద్దిసేపు అధికారులుతో పురంధేశ్వరి సమీక్ష నిర్వహించారు.

- ఇటీవలే విశాఖపట్నంలో పర్యటించిన ప్రధాని మోదీ.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.
- ఇక ఇప్పుడు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ఏపీలో పర్యటించనున్నారు.
- ఈ పర్యటనలో భాగంగా ఆదివారం కృష్ణా జిల్లాలోని గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలను అమిత్ షా ప్రారంభించనున్నారు.



తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT

శనివారం: 18-01-2025

# నేడే నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష..

**తెలంగాణ బ్యూరో, జనవరి 17 (డైలీ రిపోర్ట్):**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ చదువు అందించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాల్లో యేటా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. యేటా ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షను ఈ ఏడాది రెండు విడతల్లో నిర్వహించనున్నారు. తొలి విడత జనవరి 6వ తేదీన, రెండో విడత ఏప్రిల్ 6వ తేదీన నిర్వహించనున్నారు. అయితే ఈ ఏడాది జనవరి 18వ తేదీన నిర్వహిస్తున్న పరీక్షకు ఇప్పటికే హాల్ టికెట్లు కూడా విడుదలవగా.. నేడూ దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నవోదయ ప్రవేశ పరీక్ష జరగనుంది. జనవరి 18వ తేదీ ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు దేశ వ్యాప్తంగా ఈ పరీక్ష జరగనుంది. ఇప్పటికే పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా 27 రాష్ట్రాలతోపాటు 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 653 జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. పరీక్ష రెండు విడతలుగా నిర్వహించినప్పటికీ వీటన్నింటిలో ఆరో తరగతి ప్రవేశాలు మాత్రం ఒకేసారి జరుగుతాయి.




**జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు నేడు (జనవరి 18) దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇప్పటికే హాల్ టికెట్లు విడుదల చేయగా.. పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు ఉదయం 11 గంటలలోపు విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవల్సి ఉంటుంది..**

డైలీ రిపోర్ట్ DAILY REPORT
శనివారం: 18-01-2025

# పునరావృతం కాకుండా చూస్తాం' - భక్తులకు లోకేశ్ క్షమాపణలు

విజయవాడ బ్యూరో, జనవరి 17 (డైలీ రిపోర్ట్):

విజయవాడ కనకదుర్గమ్మ దుర్గమ్మ గుడి వద్ద తాగునీటి సమస్యపై భక్తులు ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియోకు మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించారు. కనకదుర్గ గుడి ప్రసాదం కౌంటర్ వద్ద నీటితో పాటు సరైన నిర్వహణ లేదని భక్తులు మంత్రి లోకేశ్‌కు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో వెంటనే భక్తులకు కలిగిన అసౌకర్యంపై ప్రభుత్వం తరఫున క్షమాపణలు తెలియజేస్తున్నట్లు మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం తన టీం ద్వారా సమస్యను సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి ఆదేశాలతో తక్షణమే రంగంలోకి దిగిన అధికారులు, భక్తులకు కావాల్సిన మంచినీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మంత్రి చొరవ పట్ల భక్తులు ధన్యవాదాలు తెలిపారు.




**దుర్గ గుడిలో నీటి సమస్య ఉందని 'ఎక్స్' ద్వారా లోకేశ్‌కు భక్తుల ఫిర్యాదు - భక్తులు పెట్టిన పోస్ట్‌కు స్పందించిన మంత్రి లోకేశ్**

తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT
శనివారం: 18-01-2025

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్





ఢిల్లీ బ్యూరో, జనవరి 17 (డైలీ రిపోర్ట్):

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 31 నుంచి జరిగే అవకాశముంది. తొలిరోజున పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. రెండు విడతలు జరిగే ఈ సమావేశాలు తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరగనున్నాయి. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వనున్నారు.

బడ్జెట్‌పై గంపెడు ఆశలు

బడ్జెట్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ సామాన్యుల్లో, వేతన జీవుల్లో అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. అందుకనుగుణంగా ఈసారి పన్ను చెల్లింపుదారులకు ఊరటనివ్వాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. ఇలా చేయడం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి పెరిగి, వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం యోచిస్తోంది. ఫలితంగా ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ వసూళ్లు పెరిగి, ఖజానాకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుందని ఆశిస్తోందని తెలుస్తోంది.

జీడీపీ వృద్ధి ఇలా!

2023-24 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత ఆర్థిక వ్యవస్థ, 2024-25లో 6.4 శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేయొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచనాలను వెలువరించింది. ఆర్‌బీఐ కూడా 6.6 శాతం వృద్ధిని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో 2025 బడ్జెట్‌లో వృద్ధికి ఊతమిచ్చే చర్యలు చేపట్టొచ్చన్న అంచనాలు పెరుగుతున్నాయి.

ఊరట ఎలా?

వేతన జీవులకు ఎలా ఊరట కల్పించాలనే అంశంపై కేంద్రం చాలా విషయాలను పరిశీలనలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడం ఇందులో ఒకటి. గతేడాది బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచడం కేంద్రం ముందున్న ఆప్షన్లలో ఒకటి.

కొత్త పన్ను విధానంలో ఉన్న ప్రస్తుత ట్యాక్స్ శ్లాబులను సవరించడం రెండో ఆప్షన్ అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కొత్త పన్ను విధానంలో రూ.12-15 లక్షలు ఆర్జిస్తున్న వారికి ప్రస్తుతం 20 శాతం పన్ను వర్తిస్తోంది. ఈ శ్లాబును రూ.12 లక్షల నుంచి రూ.18 లక్షలకు లేదా రూ.20 లక్షలకు పెంచాలని కేంద్రం భావిస్తోందట.

ప్రస్తుతం రూ.15 లక్షల పైబడి వార్షికాదాయం పొందుతున్న వారికి 30 శాతం పన్ను వర్తిస్తోంది. ఈ మొత్తాన్ని రూ.18 లక్షలు, రూ.20 లక్షలు పైన సంపాదిస్తున్న వారికి మాత్రమే వర్తింపజేయాలని కేంద్రం ఆలోచనగా ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరి ట్యాక్స్ శ్లాబుల సవరణ విషయంలో ఏ ఆప్షన్‌ను ప్రభుత్వం పరిశీలిస్తుందనేది చూడాలి.